**తేదీ: 26.03.2015**

**గౌరవనీయ న్యాయమూర్తి యస్. రవికుమార్**

**సి.యం.ఏ.నెంబరు.27/2015**

**తీర్పు:**

రైల్వేక్లెయిమ్స్ ట్రిబ్యునల్, సికింద్రాబాద్ బెంచ్, సికింద్రాబాద్ తేదీ 05-02-2014 న ఒఏఏ.నెం.503/2006లో జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడింది.

2. ఇందులో అప్పిలెంట్స్ క్లెయిమ్ దార్లు వార్షిక వడ్డీని పిటిషన్ దాఖలైనప్పటి నుంచి లెక్కకట్టి అందించాల్సిందిగా తీర్పు ఇవ్వలేదని వాళ్ల ఆరోపణ . అప్పిలెంట్స్ దరఖాస్తును రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ పరిశీలించి రూ . 4,00,000/- పరిహారం చెల్లించేలా ఆదేశించింది కానీ 6% వార్షిక వడ్డీ మాత్రం 12-09-2013 తేదీ లగాయితూ అనగా క్లెయిమ్ పిటిషన్ పూర్వస్థితికి తీసుకోవాలన్న తేదీ నుండి ఉత్తర్వు జారీ చేసిన తేదీ వరకు, ఆ తర్వాత పరిహారం చెల్లించే నాటి వరకూ 9% వడ్డీ ఇవ్వాలని పేర్కొంది.

3. ఇరుపక్షాల వాదనలను విన్నాము.

4. అపిల్లెంట్స్ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ క్లెయిమ్ దరఖాస్తుదారు గైరుహాజరీ వల్ల 05-03-2013 న వ్యాజ్యం కొట్టివేయడంతో క్లెయిమ్ దార్లు 13-03-2013న వ్యాజ్యం తిరిగి పూర్వస్థితికి తెచ్చేందుకు దరఖాస్తు దాఖలు చేయగా అది 12-09-2013న రూ .1,000/- చెల్లింపుతో అనుమతించబడింది . మరియు దరఖాస్తు అనుమతించిన తేదీ నుండి వడ్డీ చెల్లింపునకు అనుమతించి

దరఖాస్తు దాఖలైన తేదీ నుండి వడ్డీ చెల్లింపునకు నిరాకరించింది . న్యాయవాది వాదనలు వినిపిస్తూ క్లెయిమ్ దరఖాస్తు దారు గైరుహాజరీ సమయం చాలా స్వల్పం అని అనగా 05-03-2013 నుండి 12-09-2013 వరకేనని కానీ ట్రిబ్యునల్ వడ్డీని 2006 నుంచి నిరాకరించిందని , దాంతో, అప్పిలెంట్స్ తీవ్రంగా నష్టపోయారని అందువలన వడ్డీ చెల్లింపు మేర ట్రిబ్యునల్ ఉత్తర్వును సవరించాల్సిందిగా అభ్యర్ధించాడు.

5. రైల్వే తరపు న్యాయవాది అప్పిలెంట్స్ అభ్యర్థనను తిరస్కరిస్తూ వడ్డీని నిర్ణయించడంతో ట్రిబ్యునల్ దాని విచక్షణాధికారాన్ని న్యాయబద్ధ ంగానీ వినియోగించిందని ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని విన్నవించాడు.

6. రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ , సికింద్రాబాద్ బెంచ్ , సికింద్రాబాద్ ఓఏ నెం.503/2006లో తేదీ .05-02-2014న వెలువరించిన ఉత్తర్వు న్యాయబద్ధము , సముచితము మరియు సరైనదేనా అన్నది ఈ అప్పీలుతో ప్రస్తుతం పరిశీలించాల్సిన అంశం.

7. పాయింట్:- అప్పిలెంట్స్ తరపు న్యాయవాది తెలిపిన ప్రకారం అదే రోజు మరో ఓఏ నెం.504/2006 దాఖలు చేసినట్టు గాను మరియు అదే బెంచ్ సదరు కేసు నెం..504/2006ను పరిష్కరించినట్టు గాను, ఆ వ్యాజ్యంలో వడ్డీ దరఖాస్తు దాఖలైన తేదీ నుండి అనుమతించినట్టుగాను , కానీ ప్రస్తుత కేసులో క్లెయిమ్ దరఖాస్తుదారు గైర్హాజరీ వల్ల వ్యాజ్యం కొట్టివేస్తూ తీర్పు వెలువరించడంతో వడ్డీ మునుపటి కాలాన్ని ఉపేక్షించి కేవలం పునరుద్ధరణ దరఖాస్తు అనుమతించిన నాటి నుంచే చెల్లింపు జరిగేలా ఉత్తర్వులో పేర్కొన్నట్టుగా విశదమవుతోంది .తేదీ.05-03-2013న దరఖాస్తు కొట్టివేయబడి మళ్లీ అదే సంవత్సరంలో 12-09-2013 న పునరుద్ధరించబడి క్లెయిమెంట్లు తెలిపిన గైర్హాజరీ కారణాలను పరిశీలించి ఆ తర్వాత

సంతృప్తి చెంది సదరు దరఖాస్తుకు ఖర్చులు విధిస్తూ అనుమతించినపుడు సదరు గైర్హాజరీ కాలాన్ని ట్రిబ్యునల్ మునుపే పరిశీలించినట్టుగాను మరియు దరఖాస్తు దాఖలైన తేదీ నుండి పరిహారం సొమ్ము మీద వడ్డీని ఎటువంటి కారణం చూపకుండా నిరాకరించడమన్నది సరికాదు . క్లెయిమ్ పిటిషన్ 09-06-2006 నుండి పెండింగులో ఉందని , కేవలం ఒకే ఒక సందర్భంలో క్లెయిమెంట్ గైర్హాజరయ్యాడని మరియు సదరు గైర్హాజరీని రూ .1000/- పెనాల్టీ విధించి సదరు వ్యాజ్యాన్ని తిరిగి పునరుద్ధరించడమన్న విషయంతోపాటు సదరు కేసు తిరిగి పూర్వస్థితికి అనగా పిటిషన్ దాఖలైన తేదికి పునరుద్ధరించినపుడు అప్పిలెంట్లు ఆ తేదీ నుంచే వడ్డీకి అనర్హులవుతారంటూ అప్పిలెంట్ల తరపున న్యాయవాది ప్రత్యేకంగా విశదపరచిన విషయాన్ని ప్రశసించడంలో ట్రిబ్యునల్ వైఫల్య ంచెందింది.వడ్డీ పిటిషన్ దాఖలైన తేదీ నుండి నిరాకరించడానికి గల కారణాలను ట్రిబ్యునల్ చూపాల్సి ఉంటుంది . కానీ ఈ అంశంపై స్పష్టత రాలేదు మరియు ఎలాంటి కారణాలు చూపకుండా వడ్డీ చెల్లించే తేదీని ట్రిబ్యునల్ ఏక పక్షంగా నిర్ణయించింది . అందువల్ల ఉత్తర్వులోని ఆ భాగం సవరణ చేయాల్సివుంది.

8. ఈ కారణాల వల్ల పరిహారం సొమ్మును 6% వడ్డీతో దరఖాస్తు దాఖలైనప్పటి నుంచి ఉత్తర్వులు వెలువడిన తేదీ వరకు ఆ తర్వాత ఆ సొమ్మును ముట్టజెప్పేంత 9% వడ్డీ చెల్లించాల్సిందిగా ఉత్తర్వులో సవరణ చేస్తూ అప్పీలు అనుమతించడమైనది.

9. తదనుసారం, అప్పీలు ఆదేశించబడినది ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

10. ఫలితంగా అప్పీలులో దాఖలు కాబడిన పిటిషనులు ఏవైనా మిగిలి ఉంటే వాటిని కొట్టివేస్తున్నాము.

---

న్యాయమూర్తి, ఎస్. రవి కుమార్

తేదీ: 26.03.2015